
www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 8 జనవరి 2023

5

తిరుపతి



గ్రూప్ 1 పరీక్షలకు గట్టి భద్రతా చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి



ఆదివారం జరగనున్న గ్రూప్ 1 పరీక్షల నేపథ్యంలో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తు ఆవశ్యకతను సూచించారు. తిరుపతి నగరంలో 14 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నందున అభ్యర్థులు ఆయా సెంటర్లలో నిర్ణీత సమయంలోగా హాజరు కావాలి. పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు కొనసాగుతుంది. పరీక్షా కేంద్రాల పరిదిలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్‌లు, ఎలక్ట్రానిక్స్ సంబదపడిన షాప్స్ మొదలుగునవి ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటలవరకు మూసివేయాలన్నారు.

జీవో నంబర్ 1పై... సర్వత్రా నిరసన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా తీసుకొచ్చిన జీవో నంబర్ 1పై సర్వత్రా నిరసన మొదలయ్యింది. తీసుకొచ్చిన మరుసటిరోజే చంద్రబాబు పర్యటనపై ఉక్కుపాదం మోపడం సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. రాజకీయ పక్షాలే కాకుండా ప్రజాసంఘాలు, ఉద్యోగసంఘాలు సైతం అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ఈ జీవో నంబర్‌ను వెనక్కి తీసుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనకు బందోబస్తు నిర్వహించకుండా ఘటనలకు కారణమైన రాష్ట్ర ప్రభుత్వం, ఈ పర్యటనలనే బూచిగా చూపి జీవో నంబర్ 1 తీసుకొచ్చి ఎక్కడా ర్యాలీలు, సభలు జరపరాదంటూ హకుం జారీ చేసింది. అఖిలపక్షం నేతలు ప్రత్యక్ష ఆందోళనకు దిగి చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలంటూ నినదించాయి.

ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి నిరసన తెలిపే ఏకైక మార్గం ర్యాలీలు, ధర్నాలు, బహిరంగసభలే. అయితే వీటిని అణచివేసేలా జీవో నంబర్ 1 తీసుకొస్తూ తమ జీవో సమర్థనీయమని మంత్రులు, ఎంఎల్‌ఎలు చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ నేపథ్యంలోనే జీవో తీసుకొచ్చిన మరుసటిరోజే ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తన



చంద్రబాబు కుప్పం పర్యటన (ఫైల్‌ఫోటో)

సొంత నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ హోదాలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. జీవో నంబర్ 1 అమల్లో ఉందని, ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని పలమనేరు డిఎస్‌పి ముందస్తు నోటీసులు ఇచ్చి హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా ప్రచారరథాలను సీజ్ చేసి పోలీసులు తమ ఆధీనంలోనే మూడు రోజులూ ఉంచుకున్నారు. తన సొంత నియోజకవర్గానికి ఎంఎల్‌ఎ రాకూడదా? అని తెలుగు తమ్ముళ్లు వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత నెలకొని స్వల్ప లాఠీఛార్జి జరిగింది. కుప్పంలో మూడు రోజుల పాటు సాగిన మూడు రోజుల పర్యటన అత్యంత బందోబస్తు మధ్య సాగింది. ముఖ్యంగా వామపక్షాలు అధికార పార్టీ తీరును తప్పుబట్టాయి. ప్రత్యక్ష ఆందోళనకు దిగి జీవో కాపీలను దహనం చేస్తూ నిరసన తెలియజేశారు. ఉద్యోగసంఘాలు మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్‌సి ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఇస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి వెనక్కి తగ్గారు. ప్రత్యామ్నాయంగా జీపిఎస్ తీసుకొస్తామని చెప్పారు. పేరివిజన్‌లోనూ ఇతర రాష్ట్రాల కంటే దారుణంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో టీచర్లు, ఉద్యోగులు చలో విజయవాడ నిర్వహించి తమ నిరసన తెలియజేయడంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన చంద్రబాబు పర్యటలను సాకుగా చూపి ప్రతిపక్షాల, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల గొంతు నొక్కేలా జీవో నంబర్ 1 తీసుకొచ్చి విమర్శలను మూటగట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో తమ స్పందన ఏంటో ఎన్నికల్లో చూపిస్తామని, జగన్మోహన్‌రెడ్డి ఒంటెద్దుపోకడతో తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని ముక్తకంఠంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రజా'దృష్టి'

గొంతు నొక్కే జీవోలొద్దు : సిపిఎం

ప్రజాశక్తి - గూడూరు

ప్రతిపక్ష పార్టీల గొంతునొక్కే జీవోలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజాస్వామ్యానికి మచ్చ తీసుకొచ్చేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ అన్నారు. చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా ఉద్యమాలను చవి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. గూడూరు సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపైనా, పౌరహక్కుల మీద విఘాతం కలిగేలా జీవో నంబర్ వన్ తీసుకురావడం దారుణమన్నారు. అధికార పార్టీకి వర్తించడం లేదని, ప్రతిపక్షాలకు మాత్రమే వర్తించడం సరైన పద్ధతి కాదన్నారు. తాజాగా నెల్లూరు జిల్లాలో ఒక దళితుడిపై దాడి జరిగిందని ఉదహరించారు. ప్రభుత్వ ఆగడాలపై ప్రశ్నించకుండా ఉండేందుకు జీవో నంబర్ 1 అని




అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా కొత్త ప్రజా సమస్యలను సృష్టిస్తున్నారన్నారు. ఇటీవల మూడున్నర లక్షలకు పైగా పింఛన్లు రద్దుచేశారన్నారు. పార్టీ ప్రతిఘటించడంతో వెనక్కి తగ్గారన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులకు జీతాలిచ్చేకంటే నాలుగు సంక్షేమ పథకాలు ఇస్తే ఓట్లు వస్తాయని బొత్సా సత్యనారాయణ అనడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఎన్.యాదగిరి, కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ కార్యదర్శి పి.మణి పాల్గొన్నారు.

హక్కును కాలరాస్తే సహించబోం : సిఐటియు

సూళ్లూరుపేట : కార్మికులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యలపై శాంతియుత నిరసన తెలిపేందుకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19హక్కును కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1ను విడుదల చేయడం దారుణమని సిఐటియు ఖండించింది. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్టని పేర్కొన్నారు. 1861 నాటి పోలీసు చట్టాన్ని బూజు దులిపి బయటకు తీసిందన్నారు. కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఏళ్ల తరబడి వేచిఉన్నా పట్టించుకోకపోవడంతో జనం ఉప్పెనలా ఉద్యమాల వైపు వస్తున్నారని, వీటిని అణచివేసేందుకే ఈ జీవో అని పేర్కొన్నారు. సూళ్లూరుపేటలో జరిగిన సమావేశంలో సాంబశివయ్య, సుధాకర్‌రావు, పద్మనాభయ్య, అల్లెయ్య పాల్గొన్నారు.

హరికథా చక్రవర్తి చంద్రశేఖర్ భాగవతార్ హఠాన్మరణం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



కళామతల్లి ముద్దుబిడ్డ, హరికథా చక్రవర్తి దేశ వ్యాప్తంగా ఎన్నోన్నో సత్కారాలు అందుకున్న ప్రముఖ హరికథ విద్వాంసులు గంగురాజు చంద్రశేఖర భాగవతార్ శనివారం గుండెపోటుతో మరణించారు. ఈయన స్వస్థలం శ్రీకాళహస్తి మండలంలోని మద్దిలేడు. తల్లిదండ్రులు గంగురాజు గురునాథం శెట్టి, జయలక్ష్మమ్మ. జనవరి 1 తేదీ, 1955లో జన్మించారు. ఈయన అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ బోధనతోపాటు వేలాది సంఖ్యలో హరికథా కచ్చేరిలతో కళామతల్లికి ఎనలేని సేవ చేశారు. ప్రధానంగా తిరుమల, తిరుపతితోపాటు దేశ వ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాల్లోనూ ఆయన వేలాది సంఖ్యలో హరికథా కచ్చేరిలతో మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. చంద్రశేఖర భాగవాతార్ గొప్ప హరిదాసులుతోపాటు గొప్ప కవి, గొప్ప రచయిత. తన ప్రతిభా ప్రదర్శనతో హరికథా చక్రవర్తితోపాటు హరికథ విధ్వన్మణి, హరికృథక బాలభాస్కర వంటి బిరుదులు అందుకున్నారు. ఈయన ఎక్కువగా సంపూర్ణ రామాయణం, మహాభారతం, శ్రీనివాస కల్యాణం, శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర, దశావతారములు, మహాకవి కాళిదాసు, హరిశ్చంద్ర అన్నమయ్య చరిత్ర, మార్కండేయ చరిత్ర వంటి హరికథలు చెప్పేవారు. ఆయన మతికి కైవారం యోగినారేయణమఠం ధర్మాధికారి ఎం.ఆర్ జయరామ్‌తోపాటు అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మేడసాని మోహన్ సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి శోకతప్త హదయాలతో నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం గోవింద ధామం వద్ద చంద్రశేఖర భాగవతార్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

'టేప్ ఎక్స్ పో 2023' ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ (టేప్) ఆధ్వర్యంలో గహ నిర్మాణానికి కావలసిన వస్తు వినియోగాలపై ఏర్పాటు చేసిన ఎక్స్ పో 2023 శనివారం తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ ఆర్.శిరీష ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఎం. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గహ నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్, టెక్నాలజీ, మిషనరీస్, ఎక్విప్మెంట్ పరికరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను నగర ప్రజలకు, గహ నిర్మాణదారులకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. అనుభవజ్ఞులైన కంపెనీ ప్రతినిధులతో ఎగ్జిబిషన్ కు వచ్చిన



వారికి ఇంటరాక్షన్ కార్యక్రమం చేశామన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేసామన్నారు. ఆదివారంతో ఎక్స్ పో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టేప్ ఛైర్మన్ టి.వెంకటేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ పి.నాగేశ్వరరావు, సెక్రటరీ బి. షణ్ముగం, జాయింట్ సెక్రటరీ బి.రఘురామిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం పోరాడదాం : ఐద్వా



ప్రజాశక్తి -తిరుపతి టౌన్ అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం(ఐద్వా) 13 వ జాతీయ మహాసభలు కేరళ లో తిరువనంతపురం లో జరుగుతున్నయి. జాతీయ కార్యదర్శి ప్రవేశపెట్టిన అంతర్జాతీయ జాతీయ పరిస్థితులపై ఆంధ్రప్రదేశ్ నుండి తిరుపతి జిల్లా కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం కరోనా ప్రపంచాన్ని కుదిపేసిందని, ఈ ప్రభావంతో మహిళలు ఉపాధి కోల్పోయారన్నారు జీవచ్ఛవంలా బతుకుతున్నారన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సామాజికభద్రత, లింగ వివక్షత, భ్రూణహత్యలు, మహిళల భద్రత ,హత్యలు అత్యాచారాలు అనేక అంశాల పైన చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్నటువంటి సమస్యల పైన నిరంతరం పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

బాలికలకు భద్రతేది..?

పిచ్చాటూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో

9 ఎకరాల 20 సెంట్లు స్థలమున్నా అభివృద్ధి శూన్యం

ప్రహరీ గోడ పూర్తిచేయకనే గొప్పలు చెప్పుకుంటున్న వైనం



ప్రహరీ కట్టిన వైపు

ప్రజాశక్తి - పిచ్చాటూరు

పిచ్చాటూరు మండలంలో తిరుపతి – చెన్నయ్ జాతీయ రహదారిని ఆనుకుని జడ్‌పి ఉన్నత పాఠశాల ఉంది. అయితే 'పేరు గొప్ప ఊరుదిబ్బ' అన్న చందంగా 9 ఎకరాల 15 సెంట్లు స్థలం ఉన్నా అభివృద్ధి శూన్యమనే చెప్పాలి. ఈ పాఠశాల ఎదురుగానే అరణియార్ ప్రాజెక్టు ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రహరీగోడ మంజూరై 70 శాతం నిర్మాణం పూర్తి చేశారు. మిగిలిన 30 శాతం పనులు చేపట్టకపోవడంతో బాలికలకు భద్రత లేకుండా పోయింది. ఎవరు ఏ వైపున వస్తారో, ఏ వైపున వెళతారో తెలియడం లేదని ఉపాధ్యాయులు సైతం వాపోతున్నారు. పగలు పందులు, పోకిరి పిల్లలు, రాత్రుల్లో మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. నాడు-నేడు కింద అనేక పనులు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి అరకొరగా వదిలేసిన ప్రహరీ గోడ నిర్మాణం పట్టదా? అని ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించండి సార్ : రమ్య, టెన్త్ క్లాస్

నా పేరు రమ్య. మా కుటుంబం ఆర్థిక పరిస్థితులు బాగోక పాఠశాలలో వసతులు లేకపోయినా సర్దుకుపోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం 'నాడు- నేడు' పనులను అనేక పాఠశాలకు నిధులను మంజూరు చేస్తోంది. అయితే మా గోడు పట్టించుకోవడం లేదు. ప్రహరీగోడ నిర్మాణం పూర్తి చేసి, భద్రత కల్పించాలని పాలనాధికారిని కోరుకుంటున్నాం.

సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిది కాదా.. : రేణుక, టెన్త్‌క్లాస్

మండలంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. నేను మాత్రం ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని, జగన్ మామయ్య ఇస్తున్న హామీని నమ్మి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నాను. అయితే మౌలిక వసతులు లేవు. ప్రహరీ లేకపోవడం వల్ల పాఠశాలకు సంబంధం లేని వ్యక్తులు సైతం సంచరిస్తూ ఇబ్బంది పెడుతున్నారు.

పోకిరీ పిల్లల ఆగడాలు పెరిగాయి : అక్షయ, బైపిసి మొదటి సంవత్సరం

ఆడపిల్లలం.. అయినా తెగువ చూపి జగనన్న మాటలు నమ్మి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నాం. ఆరో తరగతి నుంచి ప్లస్ వన్ వరకు 251 మంది విద్యార్థినులు ఉన్నారు. ఎంతో ఆశయంతో వచ్చిన మాలాంటి పేద విద్యార్థులకు ప్రభుత్వం తరపున మంచి ఉపాధ్యాయులను కల్పించారు. అయితే జాతీయరహదారిని ఆనుకునే పాఠశాల ఉండడంతో సంబంధం లేని బయటి వ్యక్తులు పాఠశాలలో ప్రవేశించి మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.

రక్షణ లేని పాఠశాల : జయశ్రీ, ఎంపిపి మొదటి సంవత్సరం

పిచ్చాటూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎక్కువమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారు. మాకు ఈ ప్రభుత్వ పాఠశాలే దిక్కు. అయినా ఎంతో గర్వంగా ప్రభుత్వ విద్యను అందిపుచ్చుకుని మా చదువులు కొనసాగిస్తున్నాం. అయితే ఎంతో పెద్ద స్థలం ఉన్నా ప్రహరీ గోడ లేక బాధగా ఉంది. బాలికలకు రక్షణ లేని పాఠశాలగా దినదినం బాధతోనే చదువులను



కట్టకుండా వదిలేసిన వైపు

కొనసాగిస్తున్నాం.

వసతులు కల్పిస్తే నంబర్ వన్ పాఠశాల : హెచ్.యోగేంద్రరాజు, హెచ్ఎం



మా పాఠశాల పూర్తి విస్తీర్ణం 9 ఎకరాల 20 సెంట్లు. జాతీయరహదారిని ఆనుకుని ఎంతో పేరు ప్రతిష్టలు కలిగి ఉంది. పిచ్చాటూరు, నింద్ర మండలాల నుంచి ఎక్కువమంది విద్యార్థులు వస్తారు. 500 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వసతులు ఉంటే నియోజకవర్గంలోనే నంబర్ వన్ స్థాయిలో ఫలితాలు ఉంటాయి. అసంపూర్తిగా మిగిలిన ప్రహరీ గోడ నిర్మిస్తే సగం సమస్యలు పరిష్కారం అవుతాయి.

మరోసారి 'ల్యాంకో దౌర్జన్యం'

చిందేపల్లి రోడ్డును తవ్విన వైనం

పీఆర్వోపై చర్యలకు సీఐటీయూ డిమాండ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్

ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్(ల్యాంకో) మరోసారి దౌర్జన్యానికి ఒడిగట్టింది. చిందేపల్లి రోడ్డును శనివారం అడ్డంగా తవ్వేసి తమ దౌర్జన్య కాండను కొనసాగించింది. సాక్ష్యాత్తు పోలీసులు, రెవెన్యూ అధికారుల కళ్లెదుటే ల్యాంకో పీఆర్వో చిందేపల్లి రోడ్డును తవ్విస్తుంటే అడిగేనాథుడు కరువవ్వడం విచారకరం. ఆఖరకు చిందేపల్లి గ్రామస్తులు ల్యాంకో చర్యలను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులకు అండగా సిఐటియు నాయకులు నిలవడంతో పిఆర్‌ఓ ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. వివరాల్లోకి వెళితే...

శ్రీకాళహస్తి-తిరుపతి ప్రధాన రోడ్డు మార్గం నుండి చిందేపల్లికి లింకు రోడ్డు అనాధిగా వాడుకలో ఉంది. అది ఆర్‌అండ్ బీ రోడ్డుగా రికార్డుల్లో ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే గతంలో ల్యాంకో ఈ రోడ్డును మూసివేసి రాకపోకలను అడ్డుకోవడంతో గ్రామస్తులు తిరగబడ్డారు. దీంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు, ల్యాంకో యాజమాన్యం, గ్రామస్తులతో కలిసి ఓ ఒప్పందానికి వచ్చి చిందేపల్లి లింకు రోడ్డును యధావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు. అయితే ఇటీవల తిరిగి రోడ్డును మూసి వేయడమే కాకుండా ఆక్రమణలకు పూనుకోవడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ల్యాంకో మరోసారి రోడ్డును మూసివేసి గుంతలు తీయడం దుర్మార్గమని సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య మండిపడ్డారు. ల్యాంకో పీఆర్వో గా వ్యవహరిస్తున్న ఓ మాజీ పోలీస్ అధికారి ఈ దౌర్జన్యకాండకు నాయకత్వం వహిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు, ల్యాంకో యాజమాన్యంతో కుమ్మక్కై చిందేపల్లి రోడ్డును దగ్గరుండి కబ్జా చేయించడం అత్యంత బాధాకరమని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చిందేపల్లి రోడ్డుకు అడ్డంకులు సష్టిస్తున్న ల్యాంకో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ల్యాంకో పిఆర్‌ఓ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుబ్రమణ్యం రెడ్డి, వెంకటయ్య, రంగయ్య, బాలకష్ణ, చిందేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



అక్రమాలకు అడ్డాగా... ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్లు

నాయుడుపేటలో బాధితుల గగ్గోలు



బాధితులతో వాగ్వివాదం

ప్రజాశక్తి - నాయుడుపేట

'పద్ధతి ప్రకారం జరిగితే ఎవరికీ ఏ ఇబ్బందీ ఉండదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే బాధితులకు బాధే కలుగుతుంది.. కనీసం పలానా కారణంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వచ్చిందని బాధితులకు వివరణ ఇచ్చినా పర్వాలేదు.. అదేం లేకుండా ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేసేసి బాధితుల గోడు వినడానికి ఇష్టపడకుండా, అర్జీని సైతం తీసుకోకుండా దురుసుగా ప్రవర్తించిన రిజిస్ట్రార్ శోభ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రిజిస్ట్రార్ శోభను డిఐజి గిరిబాబు శనివారం విచారించడం గమనార్హం. గతంలో లంచాలు తీసుకుంటూ ఒకసారి సస్పెన్షన్‌కు గురైనా ఆమె వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదన్న విమర్శలు లేకపోలేదు. కార్యాలయానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులను తన పక్కనే ఉంచుకుని వారితోనే బహిరంగంగా లావాదేవీలు కొనసాగిస్తున్నారంటూ ప్రధానమైన ఆరోపణలు ఆమెపై ఉన్నాయి. ఆమె అడిగినంత ఇస్తే 'పక్కాగా' రిజిస్ట్రేషన్ జరిగిపోతుంది. పత్రాలు సరిగ్గా ఉన్న స్థలానికి ఒక రేటు, పత్రాలు సరిగ్గా లేని వాటికి మరో రేటు చెల్లుబాటు అవుతుంది. శుక్రవారం జరిగిన ఘటనే తాజా ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

నాయుడుపేట మండలం మేనకూరుకు చెందిన సర్వేపల్లి రామసుబ్బయ్య కుమారుడు సర్వేపల్లి రామచంద్రయ్యకు చెందిన సర్వే నంబర్ 163/7లోని 35 సెంట్ల భూమిని కొన్నారు. అయితే ఆ భూమి చెన్నకేశవులు పేరుపై రిజిస్ట్రేషన్ జరిగిందని చెన్నయ్‌లో కాపురం ఉంటున్న రామచంద్రయ్య కుటుంబానికి ఆలస్యంగా తెలిసింది. శుక్రవారం ఉదయం ఆయన భార్య, కుమార్తెతో కలిసి సదరు రిజిస్ట్రార్‌కు ఆ పొలం తమదని, ఏ ఆధారాలతో వారికి రిజిస్ట్రేషన్ చేశారో తెలపాలని అర్జీ ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే రిజిస్ట్రార్ శోభ అర్జీ తీసుకోడానికి సుముఖత వ్యక్తం చేయకుండా బాధితుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. అక్కడే ఉన్న పాత్రికేయులకు బాధితులు రామచంద్రయ్య కుటుంబం చెప్పుకునే ప్రయత్నం చేయగా ఆమె తన స్థాయిని సైతం మరచి రోడ్డుపైకి వచ్చి వారితో వాగ్వివాదానికి దిగుతూ మీడియా సాక్షిగా 'మీకు దిక్కున్నచోట చెప్పుకోండి, నేను అర్జీ తీసుకోను' అంటూ విరుచుకుపడ్డారు. దీంతో వారు పోలీసు స్టేషన్‌కు వెళతామని వెళుతుండగా మరలా వారిని పిలిపించి అర్జీ స్వీకరించి మరోసారి సరిగా చూస్తానని భరోసా ఇచ్చారు. రిజిస్ట్రార్ వైఖరి రిజిస్ట్రేషన్ చేయించుకోడానికి వచ్చిన వారికి విస్మకం కలిగించింది.

ఇది జరిగిన తర్వాత మరో బాధితుడు నాయుడుపేట మండలం అత్తలపాలెం గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి



ఫిర్యాదులతో విచారణ

ముందుకు వచ్చి తన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి తనని కూడా యాభై వేలు లంచం అడిగారని, దీనిపై చిత్తూరు జిల్లా డీఐజీ గిరిబాబుకు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే ఆమె పై విచారణ చేపట్టి బాధితులకు తగు న్యాయం చేస్తానన్నారని చెప్పారు. గతంలో కూడా సదరు రిజస్ట్రార్ ను అనేక మంది బాధితుల ఫిర్యాదుల పై అధికారులు ఆమెను విచారణకు పిలిచినా ఆమె సరిగా స్పందించలేదని తెలుస్తోంది. శుక్రవారం మధుసూదన్ రెడ్డి ఫిర్యాదు అందుకున్న డీఐజీ గిరిబాబు శనివారం ఉదయం ఆమెపై విచారణ చేపట్టారు అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ స్థలం రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మధుసూదన్ రెడ్డి ని యాభైవేలు డిమాండ్ చేసినట్లు పిర్యాదులమేర విచారణ చేపట్టామని, నివేదికను పై వాళ్ళకి పంపుతున్నామని, వాళ్ళు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

భూమిని అమ్మిన వారే కాజేయాలని చూస్తున్నారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మాకు భూమిని అమ్మిన వారే తిరిగి కాజేయాలని చూస్తున్నారని తిరుపతి సప్తగిరి నగర్ కు చెందిన కోట పద్మవతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంగళం పరిధిలోని చెన్నాయిగుంట గ్రామ లెక్క దాఖల సర్వే నెంబర్ 134/19లో 10 సెంట్లు, 134/20లో 10 సెంట్లు మొత్తం 20 సెంట్ల భూమిని 1986లో పరమాల సిద్ధయ్య, పరమాల రంగయ్య, చంటయ్య, పెద్ద చెంచయ్య నుండి 6 వేల రూపాయలకు కొని 5940/ 1986 గా రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. అయితే తన భర్త కోట గోవిందరాజులు 2013 ఫిబ్రవరి 20వ తేదీ మరణించాడన్నారు. 2013 నవంబర్ లో తమకు భూమిని విక్రయించిన పరమాల సిద్దయ్య చిన్న కుమారుడైన పరమాల మణి పేరుపై పరమాల రంగయ్యలు కలిసి 10 సెంట్లు భూమిని 5761/2013గా రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిపై 2014లో పిటిఆర్ కూడా చేశారన్నారు. నా ప్రమేయం లేకుండానే మా భూమిని నేను అమ్మినట్టుగా సష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. తన భూమి పై జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, పిటిఆర్ ను కూడా రద్దు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ వివాదాల గురించి తిరుగుతున్న సమయంలో మంగళం నుండి చెన్నై గుంటకు వెళ్లే మార్గంలో తమ భూమికి సంబంధించిన ఒరిజినల్ పత్రాలను పోగొట్టుకున్నానన్నారు. పత్రాలు పోగొట్టుకున్న విషయమై అలిపిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తమ భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇస్తామన్నారు. గోపి పాల్గొన్నారు.



వివరాలు తెలుపుతున్న పద్మావతమ్మ

మహిళకు కుట్టుమిషన్ పంపిణీ



గూడూరు రూరల్: ప్రగతి సేవాసంస్థ వార్షికోత్సవం సందర్భంగా జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు గూడూరులో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం10 గంటలకు గూడూరు బాలాజీ నగర్‌లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో ఓ నిరుపేద మహిళకు జీవన ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్‌ను శ్రీ కష్ణా సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ మయూరి శ్యామ్‌యాదవ్ సహాయ సహకారాలతో అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వేమారెడ్డి సురేంద్రనాథ్‌రెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్, వాచ్ షాప్ రాము, శీను, ఆక్వా రమేష్, కష్ణారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం




ప్రజాశక్తి-బాలాయపల్లి : రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం జరుగుతాయని తహశీల్దారు అజ్మీత్తుల్లఖాన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటరెడ్డి గ్రామంలో రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో పూర్తివివరాలు తెలుసుకుని సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పాల్గొన్న సర్వేయర్లకు, రెవెన్యూ సిబ్బంది చేస్తున్న సర్వేను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వాటర్ ఆదిశేషయ్య, తాళ్ళూరు శ్రీనివాసులు నాయుడు, శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేలలో అందుబాటులో యూరియా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని పోలి, యార్లపూడి పంచాయతీలలో శనివారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆర్.బి.కే లకు 50 టన్నుల యూరియా అందుబాటులోకి వచ్చిందని, అలాగే అన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

గేట్ పుత్తూరు ప్రజలకు న్యాయం చేయాలని వినతి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: గేట్ పుత్తూరు ప్రజలకు న్యాయం చేయాలని సదరన్ రైల్వే చెన్నై ఏడీఆర్ సచిన్ పునేతన్‌ను నగరి నియోజకవర్గ మాజీ టిడిపి యువత అధ్యక్షులు పోతుగుంట విజయబాబు, పట్టణ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ నెలలో పట్టణంలోని ద్రౌపది దేవి ఆలయం వద్ద గేటు పుత్తూరు వాసులు రాకపోకలు సాగించే రైల్వే ట్రాక్ మార్గాన్ని రైల్వే అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మూసి వేశారన్నారు. ఈ మార్గం లో ప్రజల రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండా ఇనుప కంచె నిర్మించారన్నారు. రోజూ వద్ధులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారస్తులతో పాటు సుమారు 30 వేల మంది ప్రజలు గేటు పుత్తూరు నుంచి పుత్తూరు పట్టణంలోకి వివిధ అవసరాల కోసం రాకపోగులు సాగించేవారన్నారు. సుమారు 70 సంవత్సరాలుగా ప్రజలు తమ రాకపోకలకు ఈ రహదారి వినియోగిస్తున్నారని తెలిపారు. వీరితోపాటు పిల్లారిపట్టు, గంగమాంబపురం, గోపాలకష్ణాపురం తదితర గ్రామాల నుంచి రైతులు, గ్రామస్థులు పుత్తూరు పట్టణానికి వచ్చేందుకు ఈ మార్గం అనువుగా ఉందన్నారు. ఈ మార్గాన్ని మూసి వేయడంతో వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు, మాజీ ఎంపీటీసీ ధనపాల్, టీఎన్‌టీయూసీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆరవ ప్రకాష్, శంకర్,నికేష్ పాల్గొన్నారు.

నేడు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పట్టణంలోని బృందమ్మ కాలనీలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ శనివారం సంయుక్తంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన గుండె, ఎముకలు, చిన్నపిల్లలు, జనరల్ మెడిసిన్ విభాగం వైద్యులు శిబిరంలో పాల్గొంటారనీ, బందమ్మ కాలనీవాసులతోపాటు సమీప ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందాలని కోరారు.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు రమ్యశ్రీ ఎంపిక



ప్రజాశక్తి - క్యాంపస్: కొచ్చిన్‌లో జరగనున్న 24వ సబ్ జూనియర్ జాతీయ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ కోదండరామస్వామి ఆంగ్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని రమ్యశ్రీ ఎంపికయ్యారు. కేరళ రాష్ట్రం కొచ్చిన్ లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జనవరి 10 నుండి 13వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా టిటిడి జేఈవో సదా భార్గవి విద్యార్థిని అభినందించారని విద్యాశాఖాధికారి ఎం.భాస్కర్ రెడ్డి చెప్పారు . విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఫెన్సింగ్, టైక్వాండో టిటిడి కోచ్ గోపి నాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సురేంద్ర బాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరి నాట్లు

- కూలీలకు భలే డిమాండ్
- పెరిగిన ఎరువుల ధరలు
- పీకల్లోతు కష్టాల్లో అన్నదాతలు



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్

అందరికీ అన్నం పెట్టడానికి రైతన్నలు ఎదుర్కొంటున్న బాధలు నానాటికి వర్ణనాతీతంగా మారుతున్నాయి. పగలనకా, రాత్రనకా కష్టపడి పంటలు పండిస్తే చివరకు పంట చేతికి వచ్చాక అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి అన్న చందంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మండలంలో మొత్తం 46 పంచాయితీలు ఉన్నాయి. దీనికి సంబంధించి పంటలు పండిస్తున్న సాగుభూమి 11వేల ఎకరాలు ఉన్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం జనవరి మాసానికి 90 శాతం సాగు భూమిలో వరి పైరు నాట్లు జరిగినట్లు అంచనా. ఈ క్రమంలో రైతులపై సాగు భారం అధికమైంది. పెరుగుతున్న డీజిల్ ధరలతో యంత్రాల వ్యయం పెరిగింది. గత ఏడాది ట్రాక్టర్ తో పొలాన్ని దున్నటానికి ఒక గంటకు 800 రూపాయలు ఖర్చు అయితే అదే ఈ ఏడాది ట్రాక్టర్ తో ఒక గంట పొలాన్ని దున్నటానికి 1100 రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు నాట్లు నాటడానికి కూలీలు విరివిగా దొరికే వారు కాబట్టి కూలీలు ఖర్చు కూడా పెద్దగా ఉండేది కాదు. కానీ ప్రస్తుత కాలంలో నాట్లు నాటడానికి కూలీలు దొరకకపోవడంతో ఇతర రాష్ట్రాలైన ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కూలీలతో అధికంగా కూలీలు ఇచ్చి పనులు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ మిషన్ తో నాట్లు నాటుకోవాలంటే ఒక ఎకరానికి సుమారు 4,500 ఖర్చు చేయవలసిన పరిస్థితి. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ఎరువుల ధరలు డి ఏ పి గత సంవత్సరం 1250 ఈ సంవత్సరం 1350 రూపాయలు గాను ఎస్ ఎస్ పి గత సంవత్సరం 375 రూపాయలు ఉంటే ఈ సంవత్సరం ఐదు వందల రూపాయలుగా పెరిగింది. ఇప్పటిదాకా ఒక ఎత్తు అయితే పంటలు పండి కోతకు వచ్చే సమయానికి కోత కోయడానికి కూలీలు దొరకకపోవడంతో అన్నదాతలు వరి కోత కోసే మిషన్ల మీద ఆధారపడవలసి వస్తుంది. వరి కోత కోసే మిషన్ కు ఒక గంటకు 2000 రూపాయలు ఉంటే అదే సమయంలో ఎక్కువ మంది రైతులకు వరి పైరు కోతకోసే మిషన్ తో అవసరం వస్తే 2000 రూపాయలు తీసుకునే దానికి బదులుగా 2500 నుంచి 3000 రూపాయలు వరకు మిషన్ యజమానులు రైతుల దగ్గర నుంచి వసూలు చేస్తారని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రయాసల మధ్య పెట్టుబడులు పెట్టడానికి డబ్బులు లేకపోయినా వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు పండిస్తే చివరకు పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయో లేదో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులపై పెట్టుబడి భారాలను తగ్గించాలని, పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

గిట్టుబాటు ధరకు ప్రభుత్వమే కొనాలి



ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు దక్కుతుందో లేదోననే భయం రైతులను వెంటాడుతూనే ఉంటుంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారుల మీద ఆధారపడి తక్కువ రేట్లకు అమ్ముకునే పరిస్థితి ఉంది. ఇకనైనా ప్రభుత్వమే మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- రమేష్, రైతు, వేడాం

శరవేగంగా సాగర్ పనులు : మేయర్, కమిషనర్



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శనివారం వినాయక సాగర్ వద్ద జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. స్మార్ట్ సిటీ లో భాగంగా బొంతాలమ్మ ఆలయం వద్ద గల వినాయక సాగర్ అభివద్ధి పనులను పరిశీలించారు. హుస్సేన్ సాగర్ తరహాలో వినాయక సాగర్ అభివద్ధి ధీటుగా ఉండాలని, వినాయక సాగర్ చుట్టు పక్కల చూపరులకు ఆకట్టుకునే విధంగా సుందరీకంగా ఉండేవిధంగా చూడాలని, వినాయక సాగర్ పనులు త్వరగా పూర్తి చేయడం కోసం ఎక్కువ మంది మనుషులను పెట్టితే పనులు తొందరగా పూర్తవుతాయని, ఫిబ్రవరి లో ప్రారంభోత్సవం చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం కరకంబాడి రోడ్డు, బొంతాలమ్మ గుడి సమీపంలో నిర్మిస్తున్న షాపింగ్మాల్ త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

జగనన్న కాలనీల్లో వీధులు ఏర్పాటు చేయండి

జగనన్న లేఔట్ లలో నిర్మిస్తున్న గహాల మధ్యలో చక్కగా వీధులు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. చంద్రగిరి మండలం కొత్తపల్లి లోని జగన్న లేఔట్ ను శనివారం ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.కమిషనర్ వెంట డి.ఈ. లు సంజయ్ కుమార్, మోహన్, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

శ్మశానవాటికలను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో గల శ్మశానవాటికల్లో పారిశుద్ధ్య పనులు చేసి పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. 39వ వార్డులో గల వివేకానంద కూడలి, జర్నలిస్ట్ కాలనీ, చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, మారుతి నగర్ లో పారిశుద్ధ్య పనులను శనివారం ఆరోగ్యశాఖ సిబ్బందితో కలసి కమిషనర్ పరిశీలించారు. చెన్నారెడ్డి కాలనీలోని కోనేరును పరిశీలించి కోనేరును శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. కోనేరు చుట్టూ పూల మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం పూర్తయిన దహనక్రియల వాటికను ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ, సానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

శ్రీరామ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి- కరకంబాడీ మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ను 'పరిచయ్ 2023' పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేణిగుంట డీఎస్పీ ఏ.రామచంద్ర హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని ఈ దశ లోనే విద్యార్థులు చెడు అలవాట్లుకి బానిసలు కాకుండా ఒక ప్రణాళిక రూపొందించుకొని తమ భవిష్యత్ కి దిశా నిర్ధేశం చేసుకోవాలన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఈ విధంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలకడం ఒక సంస్కతన్నారు. కళాశాల డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం.అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల లో ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రాంగణ ఎంపికలుకి కావాల్సిన శిక్షణను కళాశాలలో కల్పిస్తున్నామని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ 2022 విద్యా సంవత్సరానికి సంబంధించి 180 మంది విద్యార్థులు కళాశాల ప్రాంగణ ఎంపికలో సెలెక్ట్ అయ్యారని, అలానే 90శాతం పైగా ఉతీర్ణత సాధించారన్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.

రూ.25 లక్షల అంబులెన్స్ విరాళం



ప్రజాశక్తి-తిరుమల: రూ.25 లక్షలు విలువైన అంబులెన్స్‌ను తిరుమల తిరుపతి దేవస్థానానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విరాళంగా అందజేసింది. ముందుగా శ్రీవారి ఆలయం ఎదుట అంబులెన్స్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాంకు ఛైర్మన్ దినేష్ కుమార్ ఖార అంబులెన్స్ తాళాలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు. స్విమ్స్ ఆసుపత్రిలో ఈ అంబులెన్స్‌ను వినియోగించనున్నారు. కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో నరసింహ కిషోర్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, డీఐ జానకిరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'జగన్, కేసీఆర్ కలిసి ఉండాలని కోరుకుంటున్నా'

ప్రజాశక్తి- తిరుమల: పది రోజుల పాటు జరిగే ఉత్తర ద్వార ప్రవేశ దర్శనానికి సంబంధించి భక్తులకు టిటిడి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని పాలక మండలి సభ్యుడు ముద్రంశెట్టి అన్నారు..శనివారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయం వద్ద మీడియాతో మాట్లాడారు..బంగారు తెలంగాణ కోసం రామరాజ్యం స్థాపనకై పనిచేస్తున్న కేసీఆర్,నవరత్నాలను ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న జగన్‌ల పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నానన్నారు. ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని గోమాతే మనల్ని రక్షిస్తుందన్నారు.

ముందస్తుగా గుర్తిస్తే కుష్టు నివారణ సాధ్యం

ప్రజాశక్తి- పిచ్చాటూరు: కుష్టు వ్యాధి నివారణ కష్టమేమి కాదని.. నివారించడానికి జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు నివారణ విభాగం కృషి చేస్తోందని డిప్యూటీ డి.హెచ్ వో సుధారాణి అన్నారు. పిచ్చాటూరు మండలం మూడియూరు పంచాయతీ ఎల్.వి.పురం, టి.కె.పురం ఎస్టీ కాలనీలో రెండు కేసులు నమోదు కావడంతో పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి హమీద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు కళలలో ప్రావీణ్యం సాధించాలి



ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులు తరగతి గది పాఠాలతో పాటు సంగీతం, సాంస్కతిక కళలలో కూడా ప్రావీణ్యం సాధించినప్పుడే జీవితం పరిపూర్ణం అవుతుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 36వ దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాలు శనివారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా ముగిశాయి. పద్మతరంగ్ 36వ ఇంటర్ యువజనోత్సవ ముగింపు సభ శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో శనివారం ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మూడవసారి దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాలు నిర్వహించడం నిజంగా అమ్మవారి కృప అన్నారు. ప్రొఫెసర్ అలేఖ్య పుంజారా మాట్లాడుతూ ఈ సాంస్కతిక కళా కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఒక చోటికి చేర్చాయన్నారు దక్షిణాది రాష్ట్రాల విద్య విశ్వవిద్యాలయాల విద్యార్థులు అందరూ ఒకచోట చేరి సంగీత సాంస్కతిక కళా కార్యక్రమాలలో పోటీలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీల ద్వారా వివిధ రాష్ట్రాల సంగీత కళాకారులు, కళాకారుల మధ్య స్నేహబంధాలు ఏర్పడతాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ రేప్రజెంటేటివ్ గా వచ్చిన మిస్టర్ పాటిల్ మాట్లాడుతూ యూనివర్సిటీ యువ జనోత్సవాలను చాలా సమన్వయంగా సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. సహజంగా మూడు బహుమతులు మాత్రమే ఉంటుంది కానీ యూనివర్సిటీ భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని న్యాక్ అక్రిడేషన్ కోసం నాలుగు, ఐదు ప్రైజులు ఇవ్వబడిందన్నారు. అన్నీ ఈవెంట్స్ ని లెక్కకి తీసుకొని ఓవరాల్ ఛాంపియన్షిప్ యూనివర్సిటీ ఆఫ్ కేరళని విన్నర్ గా, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కొట్టాయం ని రన్నరప్ గా ప్రకటించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, చీఫ్ కోఆర్డినేటర్ ఆఫీసర్స్, ప్రొఫెసర్ అనురాధ, ప్రొఫెసర్ త్రిపుర సుందరి, కన్వీనర్ ఆర్.ఎన్.ఎస్.శైలేశ్వరి, మీడియా కోఆర్డినేటర్ నీలిమ, పిఆర్‌ఓ డాక్టర్ శ్రీరజిని, వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాకారులు పాల్గొన్నారు.

జల్లికట్టు నిర్వహణకు ఎలాంటి అనుమతి లేదు

ప్రజాశక్తి - తిరుపతి సిటి : సాంప్రదాయాలకు నిబంధనలు లేదు కానీ జల్లి కట్టు ఆనవాయితీల పేరుతో మూగజీవులను హింసించడం నేరమని, గ్రామాలలో జల్లి కట్టు నిర్వహించడానికి ఎలాంటి అనుమతీ లేదని, అనుకోని సంఘటనలు ఏదైనా నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్పి పరమేశ్వరరెడ్డి హెచ్చరించారు. జల్లికట్టు నిర్వహించే గ్రామాలలో ఇప్పటికే కౌన్సెలింగ్ ఇవ్వడంతోతో పాటు నోటీసులు కూడా జారీ చేశామన్నారు. ఆదేశాలను లెక్కచేయకుండా నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో జరిగే జల్లికట్టు గురించి కూడా ఆరా తీస్తున్నామన్నారు.సంతోషంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాల్సిన పండుగను హింసాత్మకంగా మార్చ కుండా భావితరాలకు ఆదర్శంగా ఉండాలన్నారు.

సమాజాన్ని చైతన్య పరచడంలో బిషప్‌లది కీలకపాత్ర



తిరుపతి సిటీ: సమాజాన్ని చైతన్య పరచటంలో ఉపాధ్యాయులైన బిషప్లది కీలక పాత్ర అని కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ తెలిపారు. కల్వరి అపోస్తుల చర్చి నందు ఉత్తరాంధ్ర బిషప్ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిషప్ కౌన్సిల్లో ఉన్న బిషప్ లు అందరూ ఉపాధ్యాయులకే ఉపాధ్యాయులన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎంఎల్ఎ అన్నం రెడ్డి ఆది రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ మామిడి జాన్ పాల్, బిషప్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు బిషప్ బాలరాజు పాల్గొన్నారు.

బ్యాంకు అధికారులతో ఫోటోగ్రాఫర్ల సమావేశం



తిరుపతి సిటీ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కపిల్ తీర్థం బ్రాంచ్ అధికారులు తిరుపతి ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. స్థానిక యూత్ హాస్టల్ లో జరిగిన సమావేశంలో ఆ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ ఇతర మేనేజర్లు చైతన్య ,శివకుమార్ హాజరయ్యారు. ఫోటోగ్రాఫర్స్ సమస్యల పట్ల వారు సానుకూలంగా స్పందించారు. ఫోటోగ్రాఫర్లకు లోన్ ఎలా పొందాలి? ఏ రకమైన అర్హతలు ఉండాలి? లోన్ ఎలా తీసుకోగలరు వివరించారు. ఆ సంఘం నాయకులు రాజా రాంబాబు తదితరులు బ్యాంకు అధికారులను సత్కరించారు ,ఈ కార్యక్రమంలో ఆదిశేషయ్య నాయుడు, ,శేషారెడ్డి ,వినోద్ కుమార్, రమేష్ , దొరబాబు ,గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై ఎంఎల్‌ఎని నిలదీసిన చిన్నారి



ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తమ వార్డులో నీటి సమస్యపై పదేళ్ల చిన్నారి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డిని నిలదీసి ధైర్యాన్ని ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆ చిన్నారిని మెచ్చుకున్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని భవిష్యత్తు వాళ్లదేనని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఉద్ఘాటించారు గడపగడపకు వైఎస్ఆర్సిపి కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఎర్రమిట్టలో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వీధిలో వెళు తున్న ఎమ్మెల్యేని ఆ కాలనీలోని పదేండ్ల చిన్నారి పాకాల షణ్ముఖ ప్రియా తమ కాలనీలో వాటర్ సమస్యపై వివరించింది సక్రమంగా నీళ్ల రావడంలేదని, వచ్చిన చాలీ చాలకుండా తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లింది , దీంతో నివ్వెర పోయిన ఎమ్మెల్యే చిన్నారి షణ్ముఖ ప్రియా ధైర్యాన్ని మెచ్చుకొని అభినందించారు. కాలనీలో నీటి సమస్యను సంబంధిత అధికారులతో వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ ఎన్వీ రమణ



ప్రజాశక్తి తిరుమల: తిరుమల శ్రీవారిని జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు, వారితో పాటు భారత్ బయోటెక్ ఛైర్మన్ కష్ణ ఎల్లా, జేఎమ్డి సుచిత్ర లు దర్శించుకున్నారు. శనివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈవో ధర్మారెడ్డి వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన వారు బేడి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అఖిలాండం వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం పెద్దజీయార్ మఠంలో పెద్ద జీయర్ స్వామి వారికి ఆశీర్వాదం అందజేశారు..అలాగే తిరుమల శ్రీవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు కూడా దర్శించుకున్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో మాజీ టీం ఇండియా క్రికెటర్ వి.వి.ఎస్.లక్ష్మణ్, సినీ హాస్యనటుడు బ్రహ్మానందం, డ్రమ్స్ శివమణి, సంగీత దర్శకుడు ఆర్.పి పట్నాయక్, కర్ణాటక మంత్రి ఆనంద్ సింగ్, తెలంగాణ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి లు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

రొంపిచెర్లలో ఉద్రిక్తత

- టీడీపీ, వైసీపీ నాయకుల దాడులు
- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు



ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచర్లలో శనివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గత ఐదు రోజుల క్రితం సోమలలో జరిగిన టీడీపీ వర్గీయుల ఘర్షణకు నిరసనగా అదే రోజు సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రొంపిచెర్ల క్రాస్ రోడ్డులో వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన బ్యానర్లను తీసి చెప్పులతో కొట్టి కాల్చివేశారు. దీంతో అప్పటి నుంచి ఇరువర్గాల వారు బ్యానర్లు చించుకుంటున్నారు. అలాగే రొంపిచెర్ల సర్కిల్లో శనివారం ఉదయం ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. విషయం తెలుసుకున్న రొంపిచెర్ల ఎస్ఐ శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఇరువర్గాలని చెదరగొట్టారు. బీరు బాటిళ్లు, రాళ్లతో దాడి చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. దాడులలో పలువురు గాయపడ్డారు.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణపై అవగాహన

ప్రజాశక్తి-కోట: అంగన్వాడీ ప్రాజెక్టు నుంచి అందించబడే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణపై అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన పెంచుకోవాలని జిల్లా అంగన్వాడీ ప్రాజెక్టు పీడీ జయలక్ష్మి అన్నారు. శనివారం కోట అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, సూపర్ వైజర్లు కవిత, శేషమ్మ, బుజ్జమ్మ, పద్మ, కష్ణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.